# ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : 23, జి.కార్ స్ట్రీట్, తిరుపతి - 517 501
ఫోన్ నెం. : 0877-6640634, 0877-2225159 *Email : tcbl.tirupati@gmail.com*

## స్థిరాస్తుల అమ్మకానికి వేలం : 06-03-2024

## వేలము నిబంధనలు మరియు షరతులు

1) ఆసక్తి గల వేలంపాటదార్లు వేలము రోజున స్వయంగా బ్యాంకు నందు హాజరై వేలములో పాల్గొనాలి.

2) వేలంలో పాల్గొనువారు నిర్ణీత ఫారములులను పూర్తిచేసి, ఆధార్ కార్డు కాపీ, పాన్ కార్డు కాపీ, ప్రస్తుత చిరునామా, ఇ-మెయిల్ మరియు మొబైల్ నెంబరు మున్నగు వివరాలతో బాటు తేది **05-03-2024** లోగా అధికృత అధికారికి అందజేయాలి.

3) ఆసక్తిగల వారు సంబంధిత స్థిరాస్తులను అధీకృత అధికారిని (మొబైల్ నెం. **9885424144**) సంప్రదించి తనిఖీ చేసుకొనగలరు.

4) వేలంలో పాల్గొనుటకు గాను రిజర్వు ధరలో 10% ధరావతు **(EMD)** మొత్తమును తేది **05-03-2024 సా॥ 4.00 గం॥లలోగా** అధీకృత అధికారి, ది తిరుపతి కో-ఆపరేటి బ్యాంక్ లిమిటెడ్ తిరుపతి వారి ఖాతా నెంబరు **002004005104- IFSC Code : ICIC00TTCBL** కు జమ చేయవలెను.

5) వేలం ఫారములు దాఖలు చేసినవారు తప్ప ఇతరులెవ్వరూ వేలము పాల్గొనుటకు అనుమతించబడరు.

6) స్థిరాస్తుల వేలము తేది **06-03-2024 ఉదయం 10.00 గం॥ నుండి సాయంత్రం 4.00 గం॥** వరకు నిర్వహించబడును.

7) బ్యాంకు వారి పరిజ్ఞానము మేరకు సదు స్థిరాస్తులపై ఎలాంటి తనఖా భారములు (Encumbrences) లేవు. అయినను వేలం పాటదార్లు జాగరూకతతో స్థిరాస్తులపై గల ఏవేని తనఖా భారముల గురించి స్వయముగా విచారించుకొన వలసినదిగా మనవి.

8) రిజర్వు ధర కన్నా తక్కువ ధర ప్రతిపాదించబడిన యెడల, అట్టి ధరకు అమ్మకము స్థిరీకరించబడదు.

9) వేలం నిర్వహణలో వేలంపాటదార్లు బ్యాంకువారు సూచించిన "వేలము పెంపుదల మొత్తము"తో వేలము ధర పెంచుకొనాలి. వరుస క్రమమున పది నిమిషలముల సమయంలో వేలంపాట పాడవలసివుంటుంది. వేలము ముగిసే సమయానికి అత్యధిక ధర అంజేసిన వేలంపాటదారుని విజయవంతమైన కొనుగోలుదారుగా పరిగణించబడుతుంది.

10) ఒక వేళ రిజర్వు ధరకన్నా ఎక్కువ ధర అధీకృత అధికారి పొందలేకపోయిన యెడల, సెక్యూరిటీ క్రిడిటార్ అయిన బ్యాంకువారి మరియు ఋణగ్రహీత సమ్మతితో ఆ వచ్చిన ధరకు స్థిరాస్తి విక్రయించబడుతుంది.

11) వేలములో అత్యధిక ధర అందించిన కొనుగోలుదారునికి అనుకూలంగా విక్రయం స్థిరీకరించబడుతుంది.

12) ఏ వేలంపాటనైనా అంగీకరించుటకు / తిరస్కరించుటకు / రద్దు చేయుటకు అధీకృత అధికారికి పూర్తి స్వేచ్ఛ వున్నది.

13) విజవంతమైన కొనుగోలుదారు విక్రయ ధరలో 25% మొత్తమును (EMD మొత్తము కలుపుకొని ) వేలము ముగిసిన **24 గం॥ల లోగా** అధీకృత అధికారి, ది తిరుపతి కో-అపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారి పై కనబరచిన ఖాతాకు జమ చేయాలి. లేనిచో సదరు స్థిరాస్తి తిరిగి విక్రయించబడుతుంది. విక్రయ ధరలో మిగిలిన 75% మొత్తమును విక్రయము స్థిరీకరించబడిన **15 దినములలోగా** కొనుగోలుదారు అధీకృత అధికారి యొక్క పై కనపరచిన ఖాతాకు జమచేయాలి.

14) విజయవంతమైన కొనుగోలుదారు చెల్లించిన ధరావతు (EMD) మొత్తము సదరు కొనుగోలుదారు విక్రయ ధరకు సర్దుబాటు చేయబడుతుంది. విజయవంతం కాలని వేలం పాటదారుల ధరావత్తు (EMD) మొత్తములు వడ్డీ లేకుండా తిరిగి వాపసు చేయబడతాయి.

15) పై నిర్దేశించబడిన కాలపరిమితిలోగా విక్రయ ధరలో మిగిన మొత్తమును కొనుగోలుదారు చెల్లించక విఫలమైన యెడల, బ్యాంకు వారికి చెల్లించిన 25% ధరావతు (EMD) మొత్తమును కొనుగోలుదారు కోల్పోవుదురు. సదరు స్థిరాస్తి అమ్మకము రద్దు చేయబడి తిరిగి విక్రయించబడును. మరియు కొనుగోలుదారు సదరు స్థిరాస్తిపైన మరియు ఏ ఇతర మొత్తములపైన సర్వహక్కులు కోల్పోవుదురు.

16) వేలం ప్రక్రియ పూర్తికాబడి స్థిరాస్తి విక్రయం కొనుగోలుదారుని అనుకూలంగా స్థిరీకరించబడిన పిమ్మట కొనుగోలుదారునికి అధీకృత అధికారిచే విక్రయ పత్రము (Certificate of Sale) జారీ చేయబడుతుంది. ఇందుకు సంబంధించిన స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, TDS, GST వగైరా ఖర్చులు అన్నియు కొనుగోలుదారే భరించాలి.

17) తనఖాలోని స్థిరాస్తులకు సంబంధించిన ఏవేని తనఖా భారములు మరియు ప్రభుత్వం వారికి గాని ఇతరులకు గాని చెల్లించవలసిన ఆస్తి పన్నులు, చార్జీలు, ఇతర బకాయిలకు అధీకృత అధికారి / బ్యాంక్ వారు ఎలాంటి బాధ్యత వహించరు.

18) విక్రయ పత్రము జారీ అయిన మీదట బ్యాంకు నందు డిపాజిట్ చేయబడిన తనఖా స్థిరాస్తికి సంబంధించిన హక్కు పత్రములు (Title Deeds), సంబంధిత ఇతర పత్రములు కొనుగోలుదారునికి అందజేయబడతాయి.

19) కొనుగోలుదారు బ్యాంకు వారికి చెల్లంచిన డిపాజిట్ మొత్తము విక్రయ పత్రము జారీచేయు వరకు వడ్డీ రహిత డిపాజిట్ క్రింద పరిగణించబడుతుంది.

20) విజయవంతమైన కొనుగోలుదారు ద్వారా బ్యాంక్‌కు అమ్మకపు పరిశీలన చెల్లింపు, విజయవంతమైన కొనుగోలుదారు చేయవలసిన ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క నిబంధనల ప్రకారం TDSకి లోబడి ఉంటుంది.

21) స్థిరాస్తుల విక్రయము (SARFAESI) చట్టము 2002 మరియు వేలము నిబంధనలు, షరతులకు లోబడి నిర్వహించబడుతుంది.

22) వేలము నిబంధనలు, షరతులలో దేనినైనా సవరించుటకు / మార్చుటకు / తొలగించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కు ఉన్నది.

---

తేది :

ప్రదేశము : తిరుపతి

**అధీకృత అధికారి**

ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., తిరుపతి

మొబైల్ : 9885424144

---